# నవ్వుతూ ఉండాలి Lyrics in Telugu

మనసుపడితినే రాధా
నిన్ను మరిసిఉండనీక బాధా
నాపైన జాలింతలేదా
నీసూపుల్లో నేనింత సేదా

నింగి సుక్కకన్న ఎంతోసక్కగున్న
నేలతారవని నిన్ను చూసా
పువ్వు కన్న ఎంతో అందమైన మనసు
ఉన్నదానివని నాలోదాచా

నల్లగున్న నన్ను కిట్టయ్యవన్నావు
నలుగురిలో నన్ను కింద నెట్టేసిపోయావు
ఎక్కడున్నా నువ్వు ఎక్కడున్నా
నవ్వుతూ ఉండాలి నువ్వు నవ్వుతూ ఉండాలి

సిన్ని సెమ్మగూడ నీ కంట రాలకుండ
నవ్వుతూ ఉండాలి నువు నవ్వుతూ ఉండాలి
సెమట సుక్కగూడ నీ సెంప తడపకుండ
నవ్వుతూ ఉండాలి నువు నవ్వుతూ ఉండాలి

వక్కపొద్దులెన్నో ఉంటినె
నేను మొక్కులెన్నో మొక్కుకుంటినే
నువ్వు పెద్దసదువుసదివి పేరైన
కొలువులో గొప్పగ ఉండాలని

వక్కపొద్దులెన్నో ఉంటినె
నేను మొక్కులెన్నో మొక్కుకుంటినే
నువ్వు పెద్దసదువుసదివి పేరైన
కొలువులో గొప్పగ ఉండాలని

సీకటైన వెంట నీడలాగ
సందమామ నీకు నేను వెలుగులాగ
వెట్టుంటినె కంటిపాపలాగ అయిన
ఎన్నాళ్ళు ఏడ్చిన ఏమీలేదా

నవ్వులనారాణి నీపెళ్ళిపారాణి
చూసేటి గోరాన్ని నాకివ్వబోవని
నాకివ్వబోవని అనుకుంటినేగాని అంతాబద్ధం
ఎక్కడున్నా నువ్వు ఎక్కడున్నా
నవ్వుతూ ఉండాలి నువ్వు నవ్వుతూ ఉండాలి

సిన్ని సెమ్మగూడ నీ కంట రాలకుండ
నవ్వుతూ ఉండాలి నువు నవ్వుతూ ఉండాలి
సెమట సుక్కగూడ నీ సెంప తడపకుండ

నవ్వుతూ ఉండాలి నువు నవ్వుతూ ఉండాలి

కలుపుకున్న నీతొబంధమే
కలిసికాటికెల్లినానందమే
ఈనేలన దాక్కున్న ఆకాశవీధుల్లో
సుక్కలై ఉంటామని

కలుపుకున్న నీతొబంధమే
Bharatlyrics.com
కలిసికాటికెల్లినానందమే
ఈనేలన దాక్కున్న ఆకాశవీధుల్లో
సుక్కలై ఉంటామని

ఎక్కిళ్ళువెట్టావు పాపలాగ
నమ్మి కూలినానె నేను గూడులాగ
నీలొచూసుకుంది అమ్మనేగ
అయిన ఆరింది నాగుండె దీపమేగా

ఆసిన్ని వరిసేను నన్నెట్ట మరిసేను
సిరులెన్నొకురిపించి
నాఇంటికొచ్చేను అనుకుంటినేగాని అంతాబద్ధం
ఎక్కడున్నా నువ్వు ఎక్కడున్నా
నవ్వుతూ ఉండాలి నువ్వు నవ్వుతూ ఉండాలి

సిన్ని సెమ్మగూడ నీ కంట రాలకుండ
నవ్వుతూ ఉండాలి నువు నవ్వుతూ ఉండాలి
సెమట సుక్కగూడ నీ సెంప తడపకుండ
నవ్వుతూ ఉండాలి నువు నవ్వుతూ ఉండాలి.

BHARAT lyrics

---

*More Lyrics from* [*Latha Talkies*]